గోలకొండపత్రిక

౦౭౯౧ ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

హైదరాబాదు, (దక్కన్.)

సం॥ చందా రూ ౭-౦-౦ | [illegible] ,, ,, ౩-౧౨-౦ | విడి పత్రిక ౦-౧-౪

GOLKONDA PATRIKA

HYDERABAD, (Dn.) THURSDAY 31-8-33

ఒక వారము తరువాత ప్రాతపత్రిక కోరిన యెడల వెలకు పరిమితి లేదు.

సంపుటము ౭ } శా.శ.౧౮౫౫ శ్రీముఖనామసం॥ భాద్రపదశు॥ ౧౧ గురువారము ౨౫-౧౧-౧౩౪౨ ఫ { సంచిక 33

జైలునుండి ఆస్పత్రికి ఆస్పత్రినుండి విడుదల

ఆగష్టు ౧౬ బుధవారమునాడు మధ్యాహ్నము ఎఱ్రవాడ జైలులో ప్రాయోపవేశమును బూనియుండి, ౨౦ వ తేది సాయంకాలము ౪ గంటలకు శాసూను ఆస్పత్రికి గొంపోబడిన గాంధిమహాత్ముడు ౨౩వ తేది సాయంకాలము ౩ గం ౪గి నిమిషములకు విడుదల చేయబడెను.

మహాత్ముడు జైలులోనుండి హరిజనసేవ చేయుగల్గుటకై వారికి ప్రభుత్వమువారొసంగిన సౌకర్యముల వివరమును ఆసౌకర్యములతో సంతృప్తి నొందజాలనందున గాంధిమహాత్ముడు ఉపవాసము చేయవలసివచ్చుటయు గతసంచికలో పూర్తిగా తెలుపబడెను. తర్వాత ఉపవాసమునకుపూర్వము గాంధిమహాత్మునకును ఇండియా దొరతనము వారికిని జరిగిన ఉత్తర ప్రత్యుత్తరములను ఇండియా దొరతనమువారొక కమ్యూనికుద్వారా బహిరంగపరచిరి. ఆ కమ్యూనికు ఆగస్టు ౧౭ తేది నాడు ప్రకటింపబడెను. ఉపవాస చరిత్రయంతయు ఆ కమ్యూనికునుండి తెలిసినరీతిని క్రింద వివరింపబడుచున్నది.

ఇరువదియొక్క రోజుల ఉపవాసమునకు ముందు ఎఱ్ఱవాడ జైలునందుండి హరిజనసేవ జేయుటకు మహాత్మునికి ప్రభుత్వమువారనుమతించిన సౌకర్యములు ఒకికిని తెలిసియేయుండును. తనను చూడవచ్చినవారితో నిర్బంధములేక మాట్లాడుటకును, జాబులను గ్రహించుటకును, పంపుటకును, సెక్రటరీనొకనిని యుంచుకొనుటకును, వార్తాపత్రికలను యితరవిధములగు పత్రికలను తెప్పించుకొనుటకును. హరిజనపత్రికకు వ్యాసములు వ్రాసి పంపుటకును లేక మఱియేవిధముననైనను హరి[illegible]కి పలుకానిచ్చుటకును ప్రభుత్వమువారి యనుమతిని మహాత్ముడు పొంది యుండెను. ఈసౌకర్యములనే ఈసారికూడ యీయవలసినదని మహాత్ముడు ఆగస్టు ౧ నాడు అరెస్టయిన పిమ్మట అహమ్మదాబాదులో అచటి సెంట్రల్ ప్రిజన్ సూపరింటెండెంటుకు వ్రాసెను. ఆతర్వాత మహాత్ముడు విడుదలచేయబడి మరల ఆగస్టు ౪ వ తేదినాడు అరెస్టుచేయబడినప్పుడు అదే విధముగ కోరెను హరిజనోద్యమమును అపుటచే తనజీవితమునకే భంగము కల్గునని చెప్పుచు ఆగస్టు ౭ వ తేదిలోగా జవాబుకోరెను. సర్కారువారు విషయమునంతయు వాదించుచున్నారనియు చెప్పిన తేదిలోగా తీర్మానము సాధ్యముకాదనియు గాంధిగారికి జవాబువచ్చెను. మరల ౯వ తేదినాడు ౧౦వ తేదినాడును మహాత్ముడు ప్రభుత్వమునకు జ్ఞాపకము చేసెను.

ఆగస్టు ౧౪ వ తేది సోమవారము మధ్యాహ్నము గాంధిగారు బొంబాయి ప్రభుత్వమునకు ఒకజాబు వ్రాయుచు అందులో ఇదివరకు నాల్గు జాములకు జవాబు రాకుండుటవలన హరిజనసేవకు పూర్వముండిన సౌకర్యములు యిపుడు లేవేమోయని తన హృదయము పరితపించుచున్నట్లుగ మహాత్ముడు తెలిపెను. అంతేకాక ఆతర్వాత బుధవారము మధ్యాహ్నములోపల "తనకోరిక తీరనిచో నీరు ఉప్పు తప్ప తదితరాహారమునంతయు వర్జించగలనని తన నిశ్చయమును దెల్పెను. ఆజాబులో ఈభాగము గమనింపదగినది.: నాయీ ఉపవాసముచే ప్రభుత్వమువారు బలవంతము చేయబడినట్లుండరాదు. పనిర్బంధముగాని లేక హరిజనసేవ చేయునియెడల నాకు జీవితములో యిష్టమే లేదు ....ఉపవాసము నామనశ్శాంతికే యుద్దేశింపబడినది."

ఆగస్టు ౧౬ వ తేదినాడు గాంధిగారికి ప్రభుత్వమువారొసగదలచిన సౌకర్యములు తెలియజేయబడెను. ఆసౌకర్యములు గతసంచికలో ప్రకటింపబడినవి. వాటినివిని గాంధిగారు మొదట ఉపవాసము చేయమని చెప్పిరి కాని తర్వాత బొంబాయి ప్రభుత్వమువారికి మరియొకజాబులో ఉపవాసము సాగింపదలచినట్లు తెలిపిరి. మొదట ఇండియా ప్రభుత్వమువారొప్పుకొన్న సౌకర్యముల కంటె, తాను కోరినవాటికంటెకూడ ప్రస్తుతమొసంగిన సౌకర్యములు చాల తక్కువగయున్నందున వాటికి లోబడుటవలన హరిజనసేవ ఆత్మసంతృప్తికరముగ జేయుట సాధ్యముకాదనియు అందువలన మనశ్శాంతికైనను ఉపవాసము సాగింపక విధిలేదనియు గాంధిగారు ఆ జాబులో [illegible]రించిరి.

దానితర్వాత ప్రభుత్వమువారు తామొసగదానికంటె ఎక్కువ ఒసంగక పోవుటకుగల అభ్యంతరములను గాంధిగారికి తెలిపిరి. గాంధిగారు రాజకీయ ఖైదీగానున్నప్పుడు హరిజనోద్యమారంభములోనుండెను. అప్పుడు ఆసౌకర్యము రమ్మైయుండెను- అప్పటికిని గాంధిగారితో విందని పూర్వాచారపరాయణులు గాంధిగారు జైలులోనుండి [illegible] ఉద్యమమునుసాగించుటకు తినీయరాదని గోలపెట్టిరి. ఈసారియైనను పతరగతి ఖైదీల కొసంగబడని సౌకర్యము గాంధిగారి కొసగరాదనువాదము లేకపోయినను సంఘసంస్కరణోద్యమమునకు కయిగా అనుమతించుటకు ప్రభుత్వము[illegible]

ములేక జైలు నియమములకు విరుద్ధమున్నను గతసంచికలో వివరించిన సౌకర్యముల నొసంగిరి. గాంధిగారు విడుదలలో నున్నప్పుడు హరిజనోద్యమమును గూర్చి విశేషముగ నలుచక శాసనోల్లంఘన విషయమే తలచుచు ప్రస్తుతము పూర్వ సౌకర్యములను కోరుట తప్పదుకు మరణమును విధించు మేయగుచు. సనిత్యంత లేక హరిజన సేవజేయగలుగనిచో జీవితేచ్ఛలేదనెను. పిమ్మట గాంధిగారు శాసనోల్లంఘన కృత్యము నన్నిటిని వదలి చిన వెంటనే విడుదల చేయబడెదరు అను మాటలతో ప్రభుత్వమువారి కమ్యూనికుము తెలిపినది.

ఈవిధముగ తీసుకొని గాంధిగారు బుధవారము సాయంత్రమునుండి భోజనము మానివేసిరి. ఆమాటను ౨౨ తేదీ బొంబాయి ప్రభుత్వపు హోం మెంబరు ఆగష్టు ౧౭ గురువారమునాటి బొంబాయిశాసన సభాసమావేశములో వ్విరి గాని తక్కిన విషయముల నేమియు చెప్పజాలమనిరి. ఎరవాడజెయిలులో నున్నంతవరకు మహాదేవదేశాయిగారును మరియిద్దరు ఖైదీలును మహాత్మునకు పరిచర్య చేయుచుండిరి. అయినను వారి ఆరోగ్యమును గూర్చి తెలియుటకు మార్గము లేదాయెను. కారణమేమనగా గాంధిగారిని దర్శించవలసిన వారెవరును గాంధిగారినిగూర్చిన ఏవిషయమును బయట ప్రచారము చేయకుండునట్లు వైనసే ప్రభుత్వమువారి సమ్మతి బడయుచుండిరి. జైలుసూపరింటెండెంటు లెఫ్టినెంటు కర్నలు ...గారు ప్రతిరోజు గాంధిగారినిపరీక్ష చేయుచుండిరట. అయినను వాటిఫలితములు నమ్మకముగా తెలిసినదని చెప్పజాలము. ప్రతిరోజు వార్తలకై మునుముందు పోరాడువారు మాత్రము ప్రతిరోజు గాంధిగారి బరువు ౧ పౌను తగ్గుచున్నట్లు తెల్పినారు. ౧౭వ తేదీ వారు సి. యఫ్. ఆండ్రూసుగారు బొంబాయిచేరుకొనిరి. వారు ౧౮వ తేదీ బొంబాయి హోంసెక్రటరీతో చాలసేపు సంభాషించి తర్వాత ఒంటిగంటకు ౩ గంటలకు మధ్య మహాత్మునితో సంభాషించిరి. గాంధిగారు పండుకొనియున్న గదిలో ... గాంధిగారి ఉపవాసవార్త విని శ్రీమతి కస్తూరిబాయికూడ ఉపవాసము ప్రారంభించినట్లు ఒకవార్త వ్యాపించెను. అసోసియేటెడ్ప్రెస్సు అది అసత్యమని తెలిపెను.

అగష్టు ౨౦వ తేదీ శ్రీమతి కస్తూరిబాయి కూడ ... ఆమెను ... జైలునుండి ... కొనిపోబడెను. అచట గాంధిగారిని దర్శించెను, గాని ఆదివారము సాయంకాలము మహాత్ముని ... సంభాషణకు అభ్యంతరమయ్యెను. అంతట ఆమె ... జైలుకు గొనిపోబడెను. ఆగా ... సాయంకాలము ౪ గంటలకు మహాత్మునికి సాసూను ఆసుపత్రిలో నొకగదిలోనికి మార్చిరి ... మొదలుకొని ఆసుపత్రిసిబ్బంది ... అప్పటి ... మహాత్ముని ఆరోగ్యమునుగ ... ప్రభుత్వమువారుకూడ మహాత్ముని ఆరోగ్యమును వివరించు ప్రకటనల చేయ సందున పత్రికల విలేఖరులు ... ఆదేశ ... ఉపవాసకాలములో గాంధిగారికి వికారము అప్పుడప్పుడు వచ్చినట్లును రోజురోజుకు వారిస్థితి బలహీనమగుచున్నట్లును తెలుపబడుచుండెను.

౨౦ నాటి బొంబాయి శాసనసభాసమావేశమందు హోంమెంబరుగారు శ్రీమతి కస్తూరిబాయిగాంధిగారిని ఏసరతులేక వదలివేయుటకు ప్రభుత్వమువారు తీర్మానించుకొన్నట్లు చెప్పిరి. ఆమె గాంధిగారికి పరిచర్యచేయగల్గుటకై ఆతీర్మానము చేసికొనబడెను. కాని రాత్రి ... గంటలైనప్పటికి ఆమెయింకను ఆసుపత్రిలో గాంధిగారివద్ద నుండుటకు వీలులేదాయెను. వారిటమెప్పటికి ... పోలీసులు ఎవరికైనను ప్రభుత్వము అనుమతిలేనివారిని లోపలికిపోనియకుండ జాగ్రత్తగ ... నిన్నటిరాత్రి ప్రజలలో మహాత్మునికి అపాయము సంభవించెనేమోయను భయముకూడ వ్యాపించెను. కాని దైవానుగ్రహమువలన అట్టి మాట ఏమియు ప్రభుత్వమువారికి తెలియనేలేదని బొంబాయి శాసనసభలో హోంమెంబరు చెప్పి కొంతశాంతిని కలిగించెను.

గాంధిగారిమేనల్లుడగు మథురదాసు త్రికంజిగారు రెండు ... ౧౮వ తేదీ నాడు మామగారి దర్శనము ... ౨౦వ తేదీ సాయంకాలము దర్శించిరి, అయినను ... విషయముగాని తెలుపజాలదాయెను.

... దేశమంతటను జనులు వ్యక్తులుగాను ... గాంధిగారి కోరికలను తీర్చవలసినదని ప్రభుత్వమునకు ... పంపిరి. ప్రతివారు ... గాంధిగారికి హరిజనసేవకై కావలసిన సౌకర్యము లన్నిటిని ప్రభుత్వమువారు ఈయవలయునని విన్నవించుచున్నారు. ... సి. యఫ్. ఆండ్రూసుగారికి గాంధిగారిని జూచుటకు అధికా రులు ... కలుగజేయుటలేదు. వారు ౨౦వ తేదీ సాయంకాలము ... లను చలిజేసిరి. వెంటనే మహాత్ముడు ఆస్పత్రికి గొనిపోబడెను. అక్కడ చేరినప్పటినుండి వారి స్థితి ... విడుదల అయినవెంటనే గాంధిగారు ఉపవాసము వదలిరి. ఇప్పుడువారు మేక పాలు త్రాగుచు క్రమాభివృద్ధి చెందుచున్నారు.

విత్తనములు

... పరిశాలముల కొఱకు నమ్మకమైన విత్తనములు అమ్మబడును. తొందరగా అర్జీలు పంపుడు. తోటలువేయు విషయమున సలహా ఉచితముగా ఇవ్వబడును.

ఎం. ఆర్. సిద్ధరామయ్య
తోటవ్యవసాయ విభాగము.
మాజీహార్టికల్చరల్ సర్వేఆఫీసర్ సర్కారు ...
పాయిసిరీ హార్టికల్చరల్ యినిస్టిట్యూట్
౧ ౧౫, రెసిడెన్సీరోడు హైదరాబాద్

ఐర్లాండు పరిస్థితులు

(డాక్టరు బంకి మునిరంగాచార్యు)

విశాఖపట్టణము, ఆగస్టు ౨౪:—

గత ఆయుదారు వారములలోను ఐర్లాండునందు అలజడులు పెక్కు ఉద్భవించినటుల మనకు తెలియుచున్నది. డివెలిరా నాయకుడు తనయొక్కయు, తనదేశము స్వరాజ్యపంథయొక్కయు బలమునుజిని కాపాడుటకు గొప్ప ప్రయత్నము నను గావించుచుండెను. దేశమంతయు సైనిక పరిపాలనకు ఒప్పగింపబడినటుల మనకు కనబడుచున్నది. శాసనసభ మూగింపబడినది. క్రొత్త ఎన్నికలు రావచ్చును. లేదా డివెలిరా రాజ్యాంగ సంప్రదాయముల ననుసరించి, శాసనసభను రద్దుచేసి ఐరిషు స్వేచ్ఛారాష్ట్రమునకు నియంతయై కొంతకాలమువరకును ప్రతిఘటనము లేనంత సంచరింపవచ్చును. ఒకప్రక్క యింగ్లండంతటి గొప్ప రాష్ట్రముతో ఐరిషుదేశీయులు పోరాడుచున్నారు. మరియొకప్రక్క స్వదేశమునందు కక్షలు పెరిగి విప్లవకారులయొక్క మండిగీములకు ఆటంకములు లేనందు జేయుబడెను. ఓడఫ్ఫీఅను సైనిక నాయకుని ప్రస్తుతపు కార్యక్రమము డివెలిరా పార్టీ గారికి చాల కంటకముగ నున్నది ఐర్లండునందు యుద్ధానంతరకాలమునందు వీరిరై జాతకక్షలు పెరుగగలవు. డివెలిరా పరాజయము నొందవచ్చును. యీ వ్యాసమునందు వర్తమానకాలమునందలి ఐరిషు ప్రజలయొక్క కష్టసుఖములను గురించి మనము విచారింతము

ఐరిషు స్వేచ్ఛారాష్ట్రము

గత వేయిసంవత్సరములలోను ఐర్లండు ఏరీతిని యింగ్లండువలన యేలబడి బాధింపబడినదో మనమిచ్చట చర్చ జేయవలసిన యావసరములేదు. ప్రస్తుతము భారతభూమినియేవిధమున బ్రిటిషువారు వశపరచుకొని పరిపాలించుచున్నారో, అదేవిధమున యీ వేయి సంవత్సరములనుండు ఐర్లండుకూడ పరదేశ ప్రభుత్వమునకు లోనైయుండెను. అనేక పర్యాయములు తిరుగుబాటు ప్రయత్నములు జరిగియుండినవి. కాని దేశమునకుమాత్రము స్వరాజ్యము చేకూరలేదు.

౧౯౧౮-౧౯౨౧ మహా సంగ్రామసమయమున ఐరిషు దేశీయులు కడపటి ప్రయత్నమును గావించిరి. దేశమందంతటను మాక్స్వీని, ఓకెల్లి, డీవెలిరా మున్నగు నాయకులు ప్రబోధము గావించి, తిరుగుబాటు యుద్యమమును బలపరచిరి. ఇంగ్లండు తనయొక్క సైన్యములనుబంపి యిట్టి వ్యతిరేకభావమును అణగద్రొక్క ప్రయత్నము సలిపెను. కానివిసికి; పరాజయమును నొందెను.

౧౯౨౨ లో, యింగ్లండు-ఐర్లండులకు సంధి జరిగెను. ఐరిషు ప్రజలకు తగినశక్తి లేకపోవుటచేత, సంపూర్ణ స్వరాజ్యము లేకుండ, స్వరాజ్యలక్షణములు కలిగిన రాజ్యాంగము నొకదానిని సంపాదింపగల్గిరి. ఉత్తర ఐర్లండు ప్రత్యేకప్రభుత్వముగా నియోగింపబడి బ్రిటిషువారి యధీనమునందుండుటకు వీరు ఒప్పుకొనవలసివచ్చినది. మిగత అన్ని విషయములలోను, ఐర్లండు బ్రిటిషు సామ్రాజ్యమునందలి అధినివేశ రాష్ట్రములయొక్క హక్కులను అనుభవించుటకు తటస్థించెను. గవర్నరుజనరలొకరుగలరు: సార్వభౌమునియొక్క అనుజ్ఞలేనిదే ,,శాయలు'' అనబడు శాసనసభయొక్క చట్టములు అమలులోనికి రాజాలవు. పైగా ఐరిషు స్వేచ్ఛా రాష్ట్రమువారు యింగ్లండుకు పూర్వపు బాకీలు రద్దుపడుటకుగాను సాలీనసాలుగుకోట్ల రూపాయలకుపైగా కొన్ని సంవత్సరములవరకు కప్పము కట్టుకొనుటకు ఒప్పుకొనియుండెను. యీవిధముగ పరరాష్ట్ర ప్రభుత్వ శృంఖలచిహ్నములు అనేకములు అందు ఐరిషు సంధిపత్రమునందు యిముడింపబడిన.

కాని, దేశముమాత్రము ఐరిషుస్వేచ్ఛారాష్ట్రము అని వ్యవహరింపబడినది. ఇందు ఆక్షేపణలు గలవు ౧౯౨౨-౨౩ లందు ప్రాన్స్గేవుయొక్క చివరదశయందు దేశమునందు హత్యలకు ఐనులుగా పోలీసువారి మూయిలగములు మొదలాయెను. పదిసంవత్సరములు ఓర్పుతో యుండనుమాత్రము యిట్టి స్వేచ్ఛావిహీనమైన రాజ్యాంగముండజాలదని ప్రజలుతీర్మానించిరి. డివెలిరా యొక్క కాలము సమీపించినది ఇరువది నెలల్కిందట డివెలిరా పక్షమువారు ఎన్నికలందు జయమును సంపాదించి తమనాయకుని ఐరిషు స్వేచ్ఛారాష్ట్రమునకు ప్రెసిడెంటుగా ఎన్నుకొనిరి

డివెలిరా కార్యక్రమము దుర్భిక్షపాయములు

గత యిరువది మాసములలోను, డివెలిరా ప్రభుత్వము నేకములైన క్రొత్త ప్రయత్నములను గావించియుండిరి. దేశమునకొరకెంతయు కావాడుటకు వీరి ప్రథమప్రయత్నము. రెండవది దేశీయ ఆర్థిక సాంఘిక బలమును సమకూర్చుట.

దేశము గౌరవవిషయములో డివెలిరా సంపూర్ణజయము నాశాంచినటులో సందేహములేదు. గవర్నరు జనరలును, దేశీయ ప్రభుత్వమువారును నియమించినటులలేని. అందును రాయొక్క ప్రతినిధి తొలగించెను రాజభక్తి ప్రమాణమును తొలగించి, ఐరిషు ప్రజలకు సంపూర్ణమగు యివకాశమును చేకూర్చెను. ఇంతియుగాక వ్యవసాయదారికలనబడు పైన చేకూర్చబడిన కప్పముకట్టుట మానివైచి దేశముయొక్క ఆర్థికసంపదను అభివృద్ధిచేయుటకు ప్రయత్నించెను. అంతర్జాతీయసభయొక్క కార్యనిర్వాహక సంఘమునకు అగ్రాసనాధిపతియై ఐర్లండునకు ప్రపంచరాష్ట్రములలో అసమానమగుస్థితిని సమకూర్చెను.

కాని, ఆర్థిక సాంఘిక విషయములలో మాత్రము డివెలిరా దేశీయప్రజలను సంతుష్టపరుపజాలకపోయెను. వార్షికములను రద్దుచేయుటవలన; దేశమునకు పూర్తిగ లాభము కలుగగలదు. ఈ వార్షికములను వ్యవసాయదారులకు పంచిపెట్టే వారికి ఆర్థికసంపదకు తోడ్పడియుండుటవలన డివెలిరా దేశీయ కల్యాణమును చేకూర్చగలనను భావమొకటి యుదయించెను కాని యింగ్లండు యిట్టి వ్యతిరేకభావమును సహింపజాలక, ఐర్లండునుండి వచ్చుకొలది సంవత్సరములనుండి పరిగా దిగుమతియగుచున్న ముంగావులపై పశువులు ప్రతివస్తువులు తదితరములగు వస్తువులమీద అధికముగ లేవు సుంకములను ప్రయోగించి తనకుకల్గిన నష్టమును పూడ్చుకొనగలెను. ఇందుమూలమున ఐరిషు వ్యవసాయమునకు హానికలెను. ఏమనవలనన యింగ్లండుతోతప్ప యితర దేశీయులతో ఈవస్తుసామగ్రికి తగిన వ్యాపారము కుదురజాలదు. అనగా ఐరిషు వ్యవసాయదారులు తాముత్పత్తి జేసిన వస్తుసామగ్రిని అమ్ముటకు తావులేకపోయెను. ఇందుమూలమున వారిరాబడులు సన్నగిలి ఆర్థిక విప్లవములకు కారణభూతమాయెను.

విప్లవకృత్యములు-డివెలిరా జయము గాంచగలడా?

పైగా కార్మికుల విషయములో డివెలిరా ఉద్యోగములో జరిగియున్న అమూల సంస్కారములను ఐర్లండునందు నెలకొల్పలేకపోయెను. ఇందువలన తనకు విరివిగా సహాయముజేసి పదవికి రప్పించియున్న కార్మికసంఘములవారిని డివెలిరా మెప్పింపజాలకపోయెను. అనగా డివెలిరాయొక్క పరిపాలనము. ఆర్థికసాంఘిక విషయములలో దేశమునకు విశేషలాభములు కూర్చజాలకపోయెను. ప్రస్తుతపు ప్రపంచార్థిక మాంద్యమువలన కల్గిన వృత్తిశూన్యము మున్నగు బాధలుకూడ డివెలిరాయొక్క కష్టములను హెచ్చుజేసెను. ప్రజలలో డివెలిరా పరాజితుడాయెనను భావ ముదయించినది. డివెలిరాయొక్క నా వాదనములన్నియు వ్యర్థములాయెనను ప్రతిపాదనకూడ బయలుదేరెను. ఇందుమూలమున, నిరుత్సాహము దేశమును ఆక్రమించుకొనెను. నిరుత్సాహము దౌర్జన్యరూపముగాకూడ పరిణమించుట మానవస్వభావము. ఇప్పటిలో, దౌర్జన్యపూరితమగు సంస్థలనేకము ఉదయించి డివెలిరాయొక్క పదవికి భంగములు కలుగజేసెను.

ఓడఫ్ఫీ అను సేనానాయకుని యాజమాన్యముక్రింద ,,బ్లూషర్టు'' అనబడు సైన్యమొకటియు, ,ఐరిషు రిపబ్లికను'' సైన్యమొకటియు డివెలిరాయొక్క ప్రభుత్వము నంతరింపజేయుటకు ప్రయత్నించుచున్నవి. ఒకసంస్థ చెడిపోయెను రాజకీయవిషయములలో యితరసంస్థకు కొరతలేదు ప్రజాహిత పరిపాలనము యిప్పటిలో ఐరోపాఖండమందంతటను పరాజయమును నొందుచున్నటులమనము గమనించిన విషయమే. నియంతరాష్ట్రములు డిక్టేటరుషిప్ యిటలీ, పోలండు, జర్మని మున్నగుదేశములందు నెలకొల్పబడినవి ముస్సోలిని హిట్లరులు అసర్నపాయులయిరి వీరి కార్యక్రమములను పురస్కరించుకొని, తుదకు యింగ్లండునందుకూడ ,,ఫాసిస్టు'' పార్టీలు తయారు జేయబడినవి ఓడఫ్ఫీసేనాని యిట్టి నిర్బంధరాజ్యాంగమును ఐర్లండునందు దేశీయులలో ఆశ్చర్యమేమియు లేదు.

కాని డెవిలిరా మాత్రము చిట్టచివరకు జయించగలడని నా నమ్మకము. ఈలోపల మాత్రము దేశమునందు విప్లవకారకులు మెండగములప కనెంగగలరు.

(ఆంధ్ర పత్రిక.)

— —

స్థానిక వార్తలు

ఉద్యోగ విషయములు

ఈక్రింది సహాయతాలూకాను (మదద్ గారు, తాలూకాదారులు) క్రిందివిధముగా మార్పులు గావింపబడినవి:—

మౌల్వీ రజీయొద్దీన్ గారు, ఎచ్ ఫి. యస్ ఉస్మాను బాదు డివిజనునుండి లాతూరును మౌల్వీ ముస్తఫీఅలీఖాన్ గారు లాతూరు డివిజనునుండి ఉస్మానాబాదునకు.

శ్రీ ముత్తి శేషరావుగారు లాతూరు తహసీలునుండి రాయచూరుజిల్లా మదద్గారీమాల్ పైనను మౌల్వీసయ్యదుఅహమదు ఏమొయొద్దీన్ తహసీల్దారుగారు రాయచూరు మదద్గారీమాల్ నుండి మాన్వితాలూకాకు మౌల్వీఖలీలుల్లా షరీఫ్ గారు [మాన్వితాలూకా తహసీల్దారు] ఆవురంగాబాదు మదద్గారీమాల్ పైనను మార్చబడిరి.

మేజర్ షంషీర్ మిర్జాగారి మూడునెలల శలవును ప్రభుత్వ నభాధ్యక్షులగు మహారాజా బహద్దుర్ గారు మంజూరు చేసిరి.

నవాబు ఫఖురుల్ముల్కుగారి యెస్టేటునకు సంబంధించిన మెల్పల్లియొక్క మన్నిఫగు మౌల్వీ సయ్యదలీగారు ౭ సంవత్సరములు బాగుగా నిర్వహించినందున వారికి మొదటితరగతి అధికారముల నిచ్చిరి.

నవాబు ఖాన్ ఖానాన్ బహద్దురుగారు జాగీరునకు సంబంధించిన వాగ్సంగీయొక్క వ్యాయస్థాన నాజం [నాజింఅదాలతు]అగు మౌల్వీ సయ్యదలీ అస్గరుహుసేన్ గారి ఉద్యోగ కరిమి యుం దొకసంవత్సరము హెచ్చుచేయబడినది.

క్రొత్త యుద్యోగుల నియామకము

ప్రభుత్వము ఉస్మానియా వైద్యశాలయందు ౩ క్రొత్త ఉద్యోగముల నియామకము జరుగునని తెలియుచున్నది.

ఒకమూడవ సర్జన్ ౪౫౦–౧౦౦౦ పైనను

ఇద్దరు అసిస్టెంటు సర్జనులు ౨౦౦–౪౦౦ పైనను నియమింపబడునరని తెలియుచున్నది.

డాక్టరు ఆర్. యన్ కొల్లావాలాగారి అగమనానంతరము వారిస్థానమున తాత్కాలికముగా నియమింపబడిన డాక్టరు మొహాల్ కర్ గారు మూడవసర్జన్ గా నియమింపబడురని వినికిడిగా నున్నది.

హైద్రీగారి యాగమనము

సర్ అక్బర్ హైద్రీగారు ౪ సెప్టెంబరున బొంబాయి జేరినయు అచ్చటనుండి ఇచ్చటికి ౬ వ సెప్టెంబరునకు హైదరాబాదు వత్తురని తెలియుచున్నది.

మతశాఖవారి ప్రకటన

మతవిషయకశాఖా కార్యాలయమునుండి ఈక్రింది ప్రకటన వెలువడినది:—

సాధారణముగా జిల్లాలనుండి నూతనమసీదుల నిర్మాణమునకు, సమాధి మొదలగువాని పోషణార్థమును సాధారణముగా దరఖాస్తులను పోస్టుద్వారా ఈ కార్యాలయమునకు బంపుచుందురు. వానినిగురించి తెలిసికొనుటకై మేము తిరిగి అచటికి సంబంధించినతహసీల్దారులతోను, తాలూకాదారులతోను ఉత్తరప్రత్యుత్తరములు జరుపవలసి వచ్చుచున్నది దీనివలన కార్యాలయమునకు అనవసర కార్యభారమును, కాలహరణమును కలుగుచున్నవి గాన ఇప్పటినుండి దరఖాస్తులు బంపువారు మాకు పంపుటకుబదులు తమతాలూకా తహసీల్దారుకుగాని, తాలూకాదారుకుగాని పంపినచో అక్కడినుండి మాకురాగలవు కావున అట్లు చేయుదురు గాక!

ముల్కీలకు మాత్రమే యుద్యోగములు

ముల్కీలుకాని వారికెట్టి యుద్యోగముల నియరాదని మహారాజా బహద్దురుగారు ఆజ్ఞాపించిరి

నియామకము

కే. జే. అజంఅలీ సూఫీగారి స్థానమున మౌల్వీ యూసుఫ్ హుసేన్ గారిని, మతబోధకులుగా మహారాజా బహద్దురుగారి యాజ్ఞానుసారము మతశాఖ (ఉమూరెమజహబీ) వారు నియమించిరి.

విద్యాశాఖోద్యోగులు కొరకు నిర్బంధము

భాషా ప్రవేశపరీక్ష [ట్రాన్స్ లేషన్ టెస్టు] రాయకుండ విద్యాశాఖయొక్క ప్రతి యుద్యోగియు నియామకపు తేదినుండి ౨ సంవత్సరములలోపుగా తప్పక ఉత్తీర్ణుడు కావలయును. లేనిపక్షమున రాబోవసంవత్సర మాయొక్క వేతనవృద్ధి ఆపబడును.

ప్రభువుగారి విశాలదృష్టి

హు. ఘ. న. ప్రభువుగారు జైన సాధువులను, ౧౦ జైన మతగురువులను అను మునిజయ సాగరజీగారికి, ౨౧ ఆగష్టువరకు నగరమునకు వచ్చుటకనుమతి నిచ్చిరని తెలియుచున్నది.

స్వాగత సంఘము

వైస్రాయిగారి యాగమన సందర్భమున వారిని సన్మానించుటకు నవాబు అఖీల్ జంగుబహద్దురు [సదరుల్మహామ్ తామీరాతు అమ్మా] సర్. టి. జి. టాస్కరు (సదరుల్మహామ్ మాల్ వ కొత్వాలి) నవాబు ఫఖర్ యార్జంగు (ఫైనాన్సు కార్యదర్శి) మౌల్వీ మిర్జా ఇబ్రాహిమ్ ఖాన్ (రాజకీయశాఖా కార్యదర్శి) గార్లును సభ్యులుగాగల యొక స్వాగతసంఘము మేర్పడినదని వినుచున్నాము. వైస్రాయిగారు తమ సతీతోగూడ నవంబరు మాసాంతమున వచ్చెదరని వినుచున్నాము.

మదర్సా ఆసఫియా వార్షిక నివేదిక

మలకుపేటలో ౫ మెహర్ ౧౩౩౫ ఫ॥ లో మేజర్ నవాబ్ ముమ్తాజ్ యారుద్దౌలా గారిచే స్థాపితమైన మదర్సా ఆసఫియాయొక్క ౩వ వార్షికోత్సవము ౫ మెహర్ ౧౩౪౨ ఫ॥ నాడు నవాబ్ జుల్కదర్ జంగు బహదర్ గారి యధ్యక్షత్వమున సాయంకాలము ౪ గంటలనుండి జరిగెను. మొదట ప్రాత విద్యార్థులకును క్రొత్త విద్యార్థులకును ఫుట్ బాల్ పందెము జరిగినపిమ్మట క్రీడారంగమందే అల్పాహారములు సేవింపబడెను. పిమ్మట అందరును ఉపన్యాసభవనము జేరుకొనిరి అధ్యక్ష స్వాగతానంతరము ఖురానునుండి కొన్నిభాగములు పఠింపబడెను. అటుపిమ్మట ఒక నాటకరంగమున్ను ఒక చిత్రప్రదర్శనమున్ను ప్రయోగింపబడిన తర్వాత వార్షికనివేదికను హెడ్ మాస్టరగు అబ్దుర్ నూర్, బి ఏ బి. టి. గారు చదివిరి.

వారు మొదట మదర్సా ఆసఫియాయొక్క పుట్టుపూర్వోత్తరములను సంక్షిప్తముగా వర్ణించి దాని ప్రస్తుతాభివృద్ధిని అంకెలతో నిరూపించిరి. ఆ మదర్సాలో ఉపాధ్యాయులు సమయము చిక్కనకారణమునే సర్వాను కొలువు ప్రవేశింపజాలమటచే గత సంవత్సరము మెట్రిక్ పరీక్షా ఫలితములు తృప్తికరముగ లేవనియు, ఆమదర్సా సమీపమందే చాలా మదర్సాలును భోజన గృహములును ఏర్పడుటవలన ఆమదర్సాలో విద్యార్థుల సంఖ్యయు దానికి సంబంధించిన భోజన గృహమందలి విద్యార్థుల సంఖ్యయు తగ్గినదు తాను వచ్చిన[illegible] తెలిపిరి. అబ్దుర్ నూర్ గారు [illegible] విద్యార్థులకు ఫుట్ బాలు, [illegible] మొదలగు [illegible] బాలుర [illegible] గెల్చిరి. [illegible] దానిలో ఓడిరి. రెంటిలో చరిత్రను సందర్శించు మదర్సాకు చేరిన ౨౦౦౦ గ్రంథములుగల గ్రంథాలయమును గూర్చియు లాబొరేటరీని గూర్చియు కూడవారు వివరించిరి. అంతేగాక మతవిద్యయు, వ్యాయామవిద్యయు కూడ విద్యార్థులకు ప్రసాదింపబడుచున్నది. తుదకువారు మదర్సాయొక్క అవసరములను పేర్కొని వాటికై ప్రభుత్వమువారు రూ ౫౫౦ లు ఇం[illegible] చాలదని చెప్పిరి.

విద్యార్థులకును ప్రశంసాపాత్రముగు సేవజేసిరని తలచబడిన కొందరు ఉపాధ్యాయులకును బహుమతు లిచ్చినపిమ్మట అధ్యక్షులు ఉపన్యసించిరి. తర్వాత వందన గౌరవములతో ఉత్సవము ముగిసెను.

ప్రధానోపాధ్యాయురాలికి ఇల్లు

మహబూబియా బాలికాపాఠశాల ప్రధానోపాధ్యాయురాలికై నారాయణగూడెము డిస్టిలరీవద్దనున్న ఉస్మానియా కళాశాలాధ్యాపకులగు (ప్రొఫెసర్) అబ్దుల్ హలీమ్ గారి యిల్లును కొనుటకై విద్యాశాఖవారు ప్రతిపాదింప మంజూరు చేయబడినది.

సరోజనీ నాయుడుగారి వీడ్కోలు

శ్రీమతి సరోజని నాయుడుగారు ఆరోగ్యము బాగుగా లేకున్నను పూనాకు ౧౭ వ మెహరు దినమున బయలుదేరిరి.

పునరాగమనము

౧౯౩౦ సంవత్సరమున విద్యార్థి వేతనమిచ్చి పంపబడిన మహమ్మదలీ బి. ఏ. గారు సివిల్ ఇంజనీరింగునందు బి. ఎస్. సి. పట్టమును బొందివచ్చిరి.

భర్తచే గాయపరుపబడిన స్త్రీ

ఉస్మానుపురా భర్తచే గాయపరుపబడిన స్త్రీ జీవించియే యున్నది. ఉస్మానియా వైద్యశాలయందు చికిత్స చేయుచున్నారు.

పూడిపోయిన శవము

హరిబావులీవద్ద ఒకయింటిగోడ వానలకు వాని కూలినది. ఆగోడ యొక బాలహరిమోహనరాల నాతడు మరణించెను. ఆతనిపై మట్టియంతయు పడెను. ఎవరును చూడలేదు. పురపాలకసంఘసత్వమున భటులు కొంతమన్ను తీయించినారు. కాని మన్నులోశవము పూడినది. కొన్నిదినములకు దుర్వాసన ప్రబలము కాగా ప్రజలంతయు పోలీసువారితో చెప్పిరి. వారీమట్టిని తీయించ శవము దొరకినది.

వ్యక్తులకు లైసెన్సు అక్కరలేదు

హైదరాబాదు ఆయుధశాసనము ప్రకారము వ్యక్తులు తమ సొంత ఉపయోగముకై ఉంచుకొన్న ఆయుధములకు లైసెన్సు అక్కరలేదు కాని యున్నను అట్టి ఆయుధముల పట్టిక రిజిస్టరు చేయించవలసి యుండుననియు. చెప్పబడి యున్నది. వారి ఆయుధములు అమ్మబడినప్పుడుగాని దొంగి లింపబడినప్పుడుగాని ఆవిషయమును పోలీసువారికి తెల్పనిచో ౫౦౦ రూపాయలు జరిమానా విధింపబడును.

దొంగను దొంగపట్టుట

కొల్లియోంచ క్రింద బాసాబక్కు అను వస్తరివాడు తన భార్య అంత్యక్రియలలో ఆమె సోదరిని ఎల్లినిచంప పారిపో యియుండగా ఖుప్యాపోలీసులు ఎంతవెదకినను చిక్కలేదు. ఆగష్టు ౧౩వాడు సికింద్రాబాదు రైల్వేస్టేషనువద్ద గైలు అను దొంగ బక్కును గుర్తుపట్టి పోలీసులకు తెలిపెను పోలీసులు బక్కును అరెస్టుచేసిరి చార్జిషీటు పెట్టెదరు

కృష్ణలీల నాటకము

౨౫-౮-౩౩ తారీఖున మురళీ కృష్ణ నాటకమండలి సంఘము వారు శ్రీకృష్ణలీలయను నాటకమును ప్రదర్శించిరి ఆనాటకమునందు కంసపాత్రను ధరించిన బంతారపల్లి అంజ నేయులుగారును నారదపాత్రను ధరించిన బ్ర శ్రీ బి విశ్వే శ్వరరావుగారును వారివారిపాత్రలు ఆవేశధారియు వార లభినయించిన నటనాకౌశలమును ఆయాపాత్రలకెంతయు శోభిల్లెను ౨ వ మరియు యశోద పాత్రను ధరించినవారు నాటి గోపాలకృష్ణుని తల్లి యశోదాదేవి యీయమయేనా యనిపిం చినట్లుగాని నటనాకౌశలమును జూపించినది. తక్కినవారు వారివారికిం దగినరీతి నభినయించిరి వీరి యభివృద్ధికి కొరకు అగు బ్ర శ్రీ కొప్పరపు సుబ్బారావు పంతులుగారి కెంతయు కృతజ్ఞతము

ఇట్లు యం పి కోటేశ్వరరావు

ఉద్యోగ విషయములు

వరంగల్ సూబేదారుదార శ్రీ బాపూజీదాచీవాయిగారి ఉద్యోగపరిమితయందొక సంవత్సరము హెచ్చుచేయబడినది.

ఇవ మెహరునుండి నాజరుజంగ్గారుగారి ప్రతిపాదనా నుసారము ఔరంగాబాదు డివిజను మదద్గారు జంగ్గారుఅను మౌల్వీ మహాబూబుగారికి ౩ నెలల ౨౩దినముల సెలవొసంగబడినది. ఈసందర్భమున ఈక్రింది తాత్కాలికపు ఏర్పాట్లు జరుపబడినవి.

మౌల్వీమహమ్మదు మహబూబుగారి స్థానమున వరంగల్లు డివిజను తాత్కాలిక జంగ్లాతు మదద్గారుగ పింజలరెడ్డి గారును

పింజలరెడ్డిగారిస్థానమున ఆసిఫాబాదుడివిజనులోచేనపమ్మ ౯ పల్లిఅమీనగు దోస్తు శీఖానుగారును

దోస్తు శీఖానుగారి స్థానమున పర్భని జిల్లాలోని శేరూరు తాత్కాలిక నాయబు అమీనగు అబ్దుల్ అలీగారును ఏర్పాటు చేయబడిరి. వీరందరును తమతమలకు లభించిన ఉద్యోగములలో పనభాగమున తాత్కాలికోద్యోగుల జీతములలో పనభాగము నందెదరు

కాలధిక ద్యాయాలు కాఖాధ్యక్షుల పదవులకై మెయినద్దీలా (హారుగా) మాకాంటక నకర్సరమున [illegible] పబడిరి.

లాతూరు డివిజను సహాయ తాలూక్దారగు మౌల్వీ మహబూబఖానుగారి యొక్కయు. తహసీల్దారు (లాతూరు) గు మీర్ అమ్జదుఅలీగారియొక్కయు మార్పులవలన ఈక్రింది మార్పులు గావింపబడినవి.

మస్వాఉద్ తహసీల్దారగు అక్బర్ హుస్సేన్ గారు తుల్జాపూరుకు, తుల్జాపూరుతహసీల్దారగు అబ్దుర్ (జమీరుద్దీను) యీయన మౌల్వీ మహమ్మదుయాకూబ్ గారు గుల్బర్గాకు తుల్జాపూరు తహసీల్దారగు మౌల్వీబషీర్ అహమ్మదు గారు లాతూరునకును

కష్టమ్ తహసీల్దారగు మౌల్వీ ఉమర్ ఖానుగారు పర్భంద కును

మౌల్వీగఫ్ఫారుగారు (కష్టమ్ తాలూకా కోకాక్క కెరీ సెలవులో నున్న కాలమున తాత్కాలికులు) తాత్కాలిక ముగా జిల్లా నాక్కదుగా వుందురు.

బీదరు మదద్గారుమాలును తహసీల్దారునగు ఆయనమౌల్వీ మహమ్మదుసలీంఖానుగారు వరల ౬ నెలల ఉపకారవేత నముపై ఒక సంవత్సరము ౧౩౪౫ ఫ నుండి ఉపకారవేతనము న కొసంగబడిరి.

బీదరుముంసిఫుకోర్టులయందు (మహమూద్ ఖాజా) సుద ర్గారు మెహతెమీమును మౌల్వీ ముస్తఫా యార్ ఖాన్ గారి కొసంగబడిన రెండు నెలల సెలవు సందర్భమున ౧వ అమర్దాదు నుండి వకారేతను అంతములకు మౌల్వీ ఫకీరోజలీఖాను బి ఏ గారుచేసిన తాత్కాలికపుపని మహారాజాబహద్దరుగారివలన మంజూరు చేయబడినది

గుల్బర్గాజిల్లా న్యాయస్థానపు జాయింటు నాజరుగా మిర్జామహమ్మదలీ గారికి యాత్రార్థమై ౫ నెలల ప్రత్యేకపు సెలవొసంగబడినది. ఇంతేకాక వీరికి యింకను రావలసిన వేతనము (పేష్గీ) మంజూరుచేయబడినది. ఈసందర్భములో ఉస్మానాబాదు మున్సిఫ్ అగు మౌల్వీ సయ్యదు మొహియొద్దీన్ఖాను గారు గుల్బర్గా జాయింటు నాజరగును.

మౌల్వీ మహమ్మదుహుసేన్ సిద్దిఖీగారు ఉస్మానాబాదు మున్సిఫ్ గను పనిచేసెదరు

ఎన్నికలు

ఉస్మానియా వైద్యకళాశాలయొక్క సహకార సంఘపు ఎన్నికలు ౧౬ మెహరు న్న ౧౩౪౩ ఫ దినమున ఉస్మానియా వైద్యశాల ఉపన్యాసమందిరమున జరిగెను ఫలితము లీక్రిందివిధముగా నున్నవి.

అధ్యక్షులు. లెఫ్టినెంటుకర్నల్ ఫర్హత్ అలీ బి ఏ ఎం బి
సి. ఏ హెచ్ బి గారు
(వైద్యకళాశాలాధ్యక్షులు)

ఉపాధ్యక్షులు అహమ్మదు అబ్దుల్ హమీద్ అరబుగారు

కార్యదర్శి. మహియొద్దీన్ గారు.

సంయుక్త కార్యదర్శులు. మహమ్మదు గౌసుఖాన్ లియాఖత్ లీఖాన్ గార్లు

గ్రంథపాలకుడు. షాల్ బహద్దరుగారు

ఎన్నికల యనంతరము సంఘపక్షమున కార్యదర్శి గారు అధ్యక్షులకు లెఫ్టినెంటుకర్నలు పదవి దొరకినందులకై అభి నందించి పుష్పమాలాలంకృతులుగా జేసిరి

విరాళము

హైదరాబాదు నాటకకళాభ్యుదయ సమితికి మహా రాజాబహద్దరుగారు ౫౦౦ రూపాయలు విరాళమొసంగిరి.

సవరణలు

౧ మాసపత్రిక సంపుటము ౮, సంచిక ౩౧ లో, రవ పుటయందు 'జాబులు' అను శీర్షిక క్రింద ౩వ పంక్తిలో 'పి. వీరన్న' పక్కన 'గారు' ఉండవలసినది- పొరపాటువే పడలేదు. పాఠకమహాశయులు మన్నించి చదువుకొందురు గాక.

౨ ఆదేసంపుటము ౩౨వ సంచికలో ౭వ పుటయందు "పారిజాత సేవకసమితి" యను శీర్షిక క్రింద ౧౫వ పంక్తిలో 'సదుపాయ' అనుదానికి బదులు 'ఎబదిమైళు' అనియు ౩౧ వ పంక్తిలో 'నారాయణరెడ్డి పట్లులుగారు' అనుదానికిబదులు "చోటుపల్లి హనుమంతరెడ్డిగారు" అనియు పాఠకమహాశయులు మన్నించి చదువుకొందురుగాక.

ఈరెండు సవరణలకును మాకధికారము మీయబడినది. గో. ప. సం:

గోదావరి ఉపద్రవము

(స్వకీయవిలేఖరి)

ఈఆగష్టు ౧౬,౧౧,౧౮ తేదీలందు గోదావరి నదిలో మహాప్రవాహముగ ప్రవహించినది ఈమధ్యకాలములో నింతటి ప్రవాహమెప్పుడును రాలేదు వారంరోజుల క్రిందటనుండి క్రమముగ నీ వచ్చినదిగాని మూరల రెండవసారి బ్రహ్మాండముగ వచ్చుచుండి వైమవటుల గోదావరి యొడ్డునకు ఒక అద్భుతమై కనుపించినది. పాల్వంచ భద్రాచలం తాలూకాల కిపుత్ర కులకు గోదావరి దండున్న గ్రామముల నన్నిటిని ఈప్రవాహము ముట్టడించుటయేగాక నీరుఘనుండి నీరు రాజొల్చివచ్చి ఈప్రమోత్పాతమునకు కొన్ని గ్రామములవారు తమయిండ్లవద్దనుండి దోనెలమీదనే కొండలపైకి చేరుకొన్నిరి ఈవరదల హడావుడి రెండు మూడు రోజులును గ్రామములు, పశువులు పాడుల సహా అరణ్యములగు ప్రాణములతో పాటుగాని ఈగోదావరి ప్రవాహము కొన్ని చెరువులకు కూడ ఏకముచేసినది. పునాస పైరులను పాడుచేసినది గతదినము వండే నాటుకొబడి వనపైరుల నన్నిటిని ముంచివేసినది. ౧౨వ తేదినుండి గోదావరి కొంచెము తీసబట్టి ౧౬వ తేదికిమా మూలు ప్రవాహములో పడినది ఈవారం రోజులనుండి ఒక గ్రామమునుండి ఒకగ్రామమునకు రాకపోకలులేవు ఈగోదావరియుంపుదే నష్టపడిన రైతుల సంక్షోభమునకు మేరలేదు ఇక యీపైరులు పండునో ఎండునో భగవంతునికేఎరుక. ఇటువెపుం వర్షములు తక్కువ చెరువులకూ నా పూర్తిగా నిండలేదు. ఎక్కడదాగి యున్నదో యీగోదావరి వెల్లువచే పా తిఅన్నిటిని తుడిచిపెట్టి మహాభీతావహమునకు లోనుచేసినది నిజముగా ఆరెండు మూడు రోజులు తుపాను సమయమున మహాసముద్ర తరంగముల మధ్యనోలలాడు యోడచందమున యీ గ్రామములన్నియు అలరుచుండెనని ఇట్టికష్టనష్టముల ప్రభుత్వమువారు మర్తించి రైతులకు తగిన సహాయము లొనరించెదరుగాక.

విచిత్రమైన పగటి దొంగతనము

మొన్న ౨౩వ తేది ఆగష్టు, ఆలంపల్లిజిల్లా వికారాబాదు కామెలో ఒక బీదకాపువాడు చేనికి పోయియుండగా అతని ఇంటిలో, మధ్యాహ్నము ఈతనివెనిగి యున్నది కొన్ని వెండిగల నగలను మరియు (౭౦) రూపాయలను దొంగిలించెను. తరు వరి పోలీసుఅమీనుగారు వచ్చి పంచనామా చేసుకొనిపోయి నారు ఇదివరకు ఇంకా దొంగ దొరకలేదు భవిష్యత్ దైవాను గ్రహము.

శ్రీ గణేశచౌతి మహోత్సవము

భాద్రపద శు॥ ౪ రు గురువారము సాంతము వర్యాలు లువారు హారతులు యుక్తముగా కను వినోదముగ గణేశ ప్రతిమకు తగు అలంకారములచే చేసి, తను పూజవైభవము ఏకీ భవించి జరిపి, తత తరము మహల్లెచే తిపురముముగ ఊరే గింపుచేసి రిటూరుమవేసి సంతోషము జగ్గానెంది. ఈఉత్సవ ములలో వారు తన పెద్దకొంత్యా వంతున కోమ సులభముగా స్వల్ప వ్యయము చే, మహాదానందము జరిగెను.

ఇట్లు


శ్రీముఖనామ భాద్రపద శు॥ ౪ { శ్రీవారాల [illegible] అవాంతపురం [illegible] జిల్లా నల్గొండ }

పండిత జవహర్లాలు నెహ్రూ గారివిడుదల


పండిత జవహర్లాలు నెహ్రూ గారి తల్లికి జబ్బు ఎక్కువ గున్నందున ఆమె అలహాబాదు క్రింద బాడి [illegible] నెహ్రూ గారిని ఆమెవద్ద యుండుటకు ౧౧ దినములపాటు [illegible] విడుదల చేయుచున్నట్లు యు. పి. ప్రభుత్వమువారు ఉత్తర్వు చేసిరి

మహాత్ముని ఆరోగ్యాభివృద్ధి

ఆగష్టు ౨౫ వ తేది నుండియు మహాత్ముని బరువు [illegible] పౌనులు అయినట్లును వారిపుడు పర్ణకుటి తోటలో పచారు చేయగలుగుచున్నారు, ఇక రెండుమూడు రోజులలో వారు పూర్వస్థితికి రాగలుగుదురని తెలియుచున్నది.



ముసాఫిర్



మా నవాబు

మిర్జా హష్మతుల్లా బేగ్ గారు నైజాము ముల్కీలకే బిరుదమిచ్చి నందులకు ముల్కీల కందరికిని కృతజ్ఞతాపాత్రులై యున్నారు. హైదరాబాదు రాష్ట్రములో నే దెన్నడు అశాంతియుండిన దానికి ౧౦౦ కి — పాళ్లు కారణము నైరుముల్కీల దండయాత్రయని ప్రజాప్రముఖులు భావించుచున్నారు. ఒక ముసల్మాను సోదరుడు యిట్లొక సంకల్పము నుపక్రమించినాడని వింటిమి, "హైదరాబాదు నైజాముల వృద్ధిచేయవలయుననిన పంజాబునుండి జన్మనిరోధము (Birth Control) పై యుపన్యాసము లిచ్చి ప్రచారము చేయవలెను." ఈవిషయము కొందరు సత్యమే ఉత్తరహిందూస్తానమువారు మనరాష్ట్రములో నిండిపోయి వారు పెద్ద యుద్యోగములన్నియు నించిమించి వారికే, చిన్నయుద్యోగములలో వారిచెంతవున్న లో స్నేహితులో యుండుట సహజమే.

ఇటీవల హైదరాబాదులోని ఖానాబాదునామమున్నూరుదున్నట అనేకులు మైనర్ [illegible] నిజా మున్నది. నా హాలచ్చమా [illegible] గాక్రి మేరా [illegible] దన చున్నారు. మా దేశస్థు గారి యే కావలెనని మున్నారు [illegible] కేసముల[illegible] ట ఉన్నారని మా రాజుయే [illegible] ప్రచండమైన సభను చేసి లేమకా [illegible] తెలుపుకొనుచున్నారు, కమ కురు [illegible] యున్నారు [illegible] పవలెననియు తీర్మానించిరి.

ఇంతేకాదు సర్వప్రజారంజకులైన మన ప్రియమైన ప్రభువుగారి [illegible] లేదని కాని హిందూస్తాను [illegible] అవశ్యకము లేదని ఆజ్ఞాపించియున్నారు. అట్టి [illegible] దినము [illegible] [illegible] విద్యాశాఖవారు ఒక [illegible] ముల్కీ [illegible] ము [illegible] మామూలే కేమా [illegible] మంది [illegible] సేటు [illegible] సహాయకులు [illegible] నియోగింప కోరి [illegible] దేశము యొక్క సుకృతవిశేషమువే అని యూహించమును మన మ॥ రు॥ వ॥ ప్రభుత్వ నిర్ణయము నిరాకరించిరి ఇంకొకరు—అనేకులు ముల్కీ సిఫారసు యుద్యోగములపై నియుక్తులైరి. కాని పాప

మా నైరుముల్కీ గతి యేమగుచున్నది? అతను సీఘ్రా వాపసు పోయియుండునా? ఏమో! ఘుష్యావారికే నైన తెలియకుండునా?

ప్రకృతము చెప్పబోయినదేమన మన విద్యాశాఖాధ్యక్షులవారి ఉద్యోగకాల పరిమితి యింక ౪ మాసములలో పరిపూర్తి యగుచున్నది. వీరు కూడా యొగినంతమట్టుకు హిందూస్థానమునుండి వచ్చినవారు ప్రకృతము వీరి విద్యా ప్రభుత్వకాలములో జేసినంతు న్యాయమునకు తగినట్లుగా విద్యాభివృద్ధియైనదా లేదాయను నంశము చర్చనీయము కాదు ఈసమస్య పరిపాలనా విధానమునకు (administrative policy) సంబంధించినది. మాకు జోక్యమంతగా లేదని చెప్పవచ్చును. కేవలము ప్రభుత్వము సమస్య కేవలము ప్రజాసమస్య యనునవి వేరువేరుగా నుండవు రెండునొకటే ప్రజలు తమ బాగోగులు ప్రభుత్వముతో చెప్పుకొనక తమలో తాము చెప్పుకొనిన (శ్రేయస్కరముగా నుండదు ప్రభుత్వము వారిలిసీని ప్రభుత్వమువారికి జ్ఞాపకముచేసె ప్రజలహృదయములో నంకురించిపోవుట గురించి యభివృద్ధిగా నున్న భావాంకురములను ప్రభుత్వము దృష్టికి తేవలయును అట్లుచేయకుండిన ప్రజలు తమ విధిని నెరవేర్చినవారు కారు.

కావున ఈదర్భలో మేము చెప్పదలచినదేమన మనరాష్ట్రములో అత్యున్నత విద్యాసంపన్నులగు విదేశ విద్యాపద్ధతులను జూచి నేర్చె మెరుగులు [illegible] కలరు ఎచ్చటకలరు అని ప్రశ్నించిన

"ఎందరు వెదకిమాచిన నుండందేకలరు!" అనవలసినదే విద్యాశాఖయందే విద్యాధిక్యము చేగలిగిన [illegible] కావలసినన్ని కంపు [illegible] వారని మాప్రాంచుట పాడ్యముకాదు అది ప్రభుత్వమువారు నిర్ణయించుకొనవలసిన విషయము న్యాయమైన మనమితముకో యూహింపయము లో ముఖ్యమైనదే మేము భావించుచున్న ప్రభుత్వమువారిని ఇరుకులో పెట్టబోనకారాదని మేము పూచించలేము లేక [illegible] సర్వజనప్రియులు విద్యాధికులను తీరు మాంపజాలకుండ [illegible] విద్యాశాఖాధికారి [illegible] [illegible] వ్యవహారశాఖాధికారి [illegible] [illegible] 'అది' [illegible] అనుకూలము [illegible] [illegible] [illegible] కి యుక్త [illegible] నియోగించిన బాగుండునని యాలోచించుచున్నాము.

[illegible] మున్నాముల్కీముల్కీ [illegible] ముల్కీ [illegible] యభిప్రాయ [illegible] మనరాష్ట్రములో [illegible] [illegible] నుండువరకే చర్చను గురించి యెన్ని మారులు వ్రాసినను మా ముల్కీసోదరులును మా ప్రియమైన ప్రభువుగారును సంతోషించుదురని మా విశ్వాసము. ఇక నచ్చనిది నైర్ముల్కీ యధికారులకే! అదివారి గ్రహచారము

—

సంస్కృతవిద్యాభివృద్ధి

—

నిజాంరాష్ట్రీయ మహాజనులారా, మన ఇండియాదేశములో సంస్కృతభాష పూర్వకాలములో ఎంత అభివృద్ధి పొందియుండెను ఇప్పుడు ఎంత క్షీణదశను పొందియున్నదనే విషయము మనకు బాగా విశదమైయున్నది సంస్కృతభాషయొక్క ప్రాచీనతను గురించియు సౌందర్యమును గురించియు గాంభీర్యమును గురించియు వారి గలవిహిగాముప్పిక పాధకశక్తిని [illegible] రించియు వ్యాసములు పత్రికద్వారా ప్రచురము చేయబడును సంస్కృతభాషయొక్క మాహాత్మ్యము నెరింగిన పాశ్చాత్యులు మొదలైనవారు యీభాషయందుగల మనుస్మృతి మొదలైన గ్రంథములను భాషాంతరము లయందు తర్జుమాచేసియున్నారు పూర్వీకులైన రాజులు మహర్షులు మొదలైన పెద్ద మహాజనులచేత నాదరింపబడిన యీభాష ఇప్పుడు దేశాంతరములకంటె మన నిజాంరాష్ట్రములోనే చాల క్షీణదశను పొందియున్నది. ధార్మికాగ్రేసరులైన మన నిజాంరాష్ట్రీయజనులయొక్క ద్రవ్యము దేశాంతరములలోగల పాఠశాలల కుపయోగపడుచున్నది. గనుక అట్టి ధార్మికాగ్రేసరులు దానముచేసి మన హైదరాబాదులోనే నేను ఒక సంస్కృతపాఠశాల స్థాపించుటకు సమ్మతుడనైయున్నాను. ఈకాలములో సంస్కృతము చదువగలంచిన విద్యార్థులు ఉపాధ్యాయునియొక్క జంటాము నండు మాత్రము ఉపకరించెదనని నే విషయము నాశ్రాజనము ఉచితముగా చదువుచెప్ప దలంచినను చందె నాను దుర్లభులైయున్నారు గనుక విద్యార్థిపద్ధతులను నాకు తాము యథాశక్తి ప్రన్నపహాయము చేయవలయును తాముకూడ తమ ఉద్యోగానికి క్షేమైన సమయములో గీర్వాణభాష నభ్యసించి కృతార్థులగుదురు నేను తిరుపతి కళాశాలలో రెండుపంవత్సరములు కావ్యనాటకాలంకారములు చదివి వ్యాకరణశాస్త్రము మహామహోపాధ్యాయుని చదివియున్నాను మద్రాసు యూనివర్సిటీలో వ్యాకరణశిరోమణి పరీక్షను పాసుచేసియున్నాను వేదాంతశాస్త్రమును సమగ్రముగా యథార్థసంప్రదాయముగా లక్ష్మి వసుతి చేసియున్నాను. గనుక విద్యాభివృద్ధిని గురించి ఒక సమయమున పర్యాయమిదే కానీ గీర్వాణభాష నభ్యసింపదలంచిన విద్యార్థులకు యీసమయము [illegible] [illegible] [illegible] అరవము మొదలగు హిందీనుండు బోధించుటకు అ [illegible] [illegible] బాబురెడు తెనుగు, అరవము, హిందీ, ఇంగ్లీషు భాషలనుకూడ బోధింపగలను వివరములకు క్రింది విలాసమునకు వ్రాసి తెలిసికొనవచ్చును.

ఇట్లు,
[illegible] సంస్కృతభాషాభిమాని
విద్వాన్ చిలుకూరు [illegible]
[illegible] శాస్త్రి
(వ్యాకరణ శిరోమణి)
871 f [illegible]
[illegible] హైద్రాబాద్ దక్కన్

—

జాబులు

[illegible]

[illegible]

ఇట్లు
ఒక రెడ్డి

నవాబు [illegible] సింగు గారికి ౬ నెలలు కఠినశిక్ష

నవాబుగారు దోషియని సమ్మతించుట

[illegible]

[illegible]

రామచంద్ర జనార్దన్ గారికి ౧౫ మాసముల శిక్ష

[illegible]

[illegible]

సికింద్రాబాదు డిస్ట్రిక్టు మున్సిఫుగారి కోర్టులో

ఒరిజనల్ సూట్ నెంబరు 84 సంవత్సరము 1933.

నారాయణ చిన్ననాగయ్య వల్లు బాలయ్య, వయస్సు 25, వృత్తి వ్యాపారము, సా॥ [illegible], [illegible] జిల్లా [illegible} — వాది

[illegible] బాలయ్య [illegible], వయస్సు 50, వృత్తి వ్యాపారము, [illegible], [illegible] జిల్లా [illegible]. — ప్రతివాది

దావా కట్టడము రూ 25 3—14—0 కు వదరువాది ప్రతివాదిపైన పదరుకోర్టులో సివిల్ దావాగట్టడము రూ2503-14-0 పొందుటకు తెచ్చియున్నాడు. దావా తాకీదు సెప్టెంబరు 9వ తేది 1933 సంవత్సరము శనివారము [illegible] [illegible] ప్రతివాది [illegible] దావావి. [illegible]

23.8.1933. [illegible]

సికింద్రాబాదు [illegible]

నెస్సి [illegible] పోగొట్టుకొంటిని

[illegible]

[illegible]

[illegible]
182 [illegible]
[illegible] బొంబాయి

[illegible]

హి. ఘ. వ. నిజాం సంస్థానపు రైల్వే నోటీసు

[illegible]

తేది 28 ఆగస్టు 33 సికింద్రాబాదు

(సంతకం)
[illegible]
[illegible]

దేశీయ సంస్థానములు

సంస్థానాధిపతుల రక్షణ శాసనములు

అనధికార సభ్యుల తీవ్ర ప్రతిఘటనము

ప్రభుత్వమువారి బిల్లు ప్రతిపాదింపబడు చుండుట

సిమ్లా, ఆగస్టు ౨౫ —

సంస్థానాధిపతులను వెలుపలి యాందోళనము నుండి రక్షించుటకు ఒక శాసనము అవసరమా కాదా యను విషయము చాలకాలమునుండి చర్చలోనుండెను. ఈసమయమున నిట్టి శాసనము అవసరముకాదను వారివాదము ప్రబలమైనట్లు ఒకప్పుడు తోచెను. కాని సంస్థానాధిపతుల ఒత్తిడియెక్కువైనట్లున్నది వారిని ఫెడరేషనులో కలుపుకొనవలెనని ప్రభుత్వమువారు ఆసక్తిగానున్నారు గనుక భారతదేశమునందలి పత్రికలను వ్యతిరేకముగా నీశాసనము గావించి సంస్థానాధిపతులకు రక్షణము కల్పింప ప్రభుత్వమువారు కోరుచున్నట్లు తెలియుచున్నది. మొదట కాశ్మీరువిషయము ఆందోళన ప్రారంభమైనపుడు ఈశాసనము సంగతి తలపెట్టబడెను. బ్రిటిషు ఇండియానుండి జట్లు పంపబడుచుండెను. మరియు పత్రికలలో ఆందోళనము హెచ్చెను. అప్పుడు ఒక ఆర్డినెన్సు చేయబడెను. కాని ఆర్డినెన్సు సకాలములోగాక కొంచెము ఆలస్యముగా చేయబడెను. తరువాత అల్వారు భావల్పూరుల విషయమై యిట్టిదే చేర్పడెను. ఇప్పుడు తనకు విరుద్ధముగా బ్రిటిషు పరిపాలిత దేశమునందలి పత్రికలు ప్రచారము చేయుచున్నట్లు పాటియాలా మహారాజాగారు చెప్పుకొనినారు.

క్రొత్త ఎమర్జెన్సీ ఆక్టుక్రింద బ్రిటిషు ఇండియాలోగల అధికారములన్నియు తమకు కావలెనని సంస్థానాధిపతులు చెప్పుకొనియున్నారు.

భారతప్రభుత్వమువారిలో నీవిషయమై యభిప్రాయభేదము కలిగెను. భారతశాసనసభయందలి అనధికారసభ్యులు యిట్టిశాసనము నెన్నడును అంగీకరింపరు గనుకను ఫెడరేషను యేర్పడబోవుచున్న సమయమున సంస్థానములకును బ్రిటిషు ఇండియాకును సఖ్యముండవలసిన రోజులలో భారతదేశమునందలి పత్రికలన్నియు సంస్థానాధిపతులకు వ్యతిరేకముగానుండును గనుకను భారతప్రభుత్వ సభ్యులలో కొందరు యిట్టిశాసనము చేయుటకు ప్రతిఘటించెదరు. మరియు రాబోవు రాజ్యాంగవిధానములో సంస్థానాధిపతులు గూడ నుందురు గనుక ఫెడరల్ శాసనసభలో యిట్టిశాసనము చేసిన బాగుండునని ఈయభిప్రాయము తెలిపినవారు చెప్పిరి. ఇప్పుడు భారత ప్రభుత్వము వారిచే ప్రతిపాదింపబడుచున్న బిల్లును ప్రతియొకరు ప్రతిఘటింపవలెనని అనేకులు [illegible] మాట్లాడిన అనధికార శాసనసభ్యులందరును చెప్పిరి. బిల్లును సెలెక్టుకమిటీకంపుట మంచిదా, లేక సెలెక్టుకమిటీ ప్రతిపాదనమంగీకరించుట మంచిదాయని ప్రస్తుతము వారాలోచించుచున్నారు. ప్రభుత్వమువారి వైఖరికై ఇదియంతయు నాధారపడియుండును. ఏలననగా వారికి మెజారిటీ లేదు. తమపట్టును వారు నెగ్గించుకొనగలరు. ఎవరిని ఓడింపగలరు. ఇంతవిషయమై ప్రభుత్వమువారికి ప్రజాభిప్రాయము తెలియుననియు, త్వరపడి నిర్ణయము జరుపవారు దలచుకొనుటకు కారణములేదనియు వారనుచున్నారు.

ప్రపంచ మత సమావేశము

బరోడా మహారాజుగారి అధ్యక్షత

చికాగోలో జరుగనుండుట

అన్ని మతములవారికి పరస్పర సహాయ భావముండవలసిన యావశ్యకత

క్వీబెక్, ఆగస్టు ౨౫ —

చికాగోనగరమున జరుగనున్న ప్రపంచ మత సమావేశాధ్యక్షపదవి నలంకరించుటకు బరోడా మహారాజుగారు నేడు ఆంగ్లదేశమునుండి యిచ్చటికివచ్చిరి.

చికాగో సభవిషయమై యడుగగా అన్నిమతముల యాశయము ఒక్కటేయనియు మానవకోటియొక్క సౌఖ్యమునకు కారణభూతమగు పరస్పర సహకారభావము అన్నిటిలోను కలదనియు మహారాజాగారు చెప్పిరి. చికాగోలో జరుగనున్న ప్రపంచ మతసమావేశము ఈభావమును హెచ్చించుగాక యని మహారాజాగారు కోరిరి.

నిరుద్యోగము-ఆత్మహత్య

లాహోరు ఆగస్టు ౨౫ —

ఇద్దరు హిందూ యువకులు నిన్న సాయంకాలము [illegible] రైలుక్రిందపడి చనిపోయిరి. రైల్వేస్టేషనులో [illegible] గా పోవుచుండిన రైలుపై [illegible] మార్గమునకు అడ్డముగ పడిపోవుట డ్రైవరు గాంచి [illegible] ఆపివేసెనుగాని రైలుచక్రములలోపడి వారిద్దరును క్రిందపడి తలతెగి మరణించియుండిరి. వారు నిరుద్యోగులైనందున నిరాశచే యిట్లు ఆత్మహత్య గావించుకొనిరని తెలియుచున్నది. తెలియుచున్నది

పాడుబావిలో నల్గురిచావు

లాహోరు ఆగస్టు ౨౫: —

షికారుపురమను ఒక చిన్నపల్లెయందు [illegible] నూతిలో పడిపోయినది. దానినితీయుటకొరకు [illegible] నూతిలోదిగెను కాని ఎంతసేపటికి రాలేదు అతనికొరకు అతనితండ్రి నూతిలోదిగెను అతనుగూడ ఎప్పటికిని రాకుండుటచే వాని మిత్రుడొక మహమ్మదీయుడు లోనికిదిగెను. వారి యుగ్గురిసంగతి తెలియనందున మహమ్మదీయుని [illegible] గూడ నూతిలోదిగెను. [illegible] పలువురు అచటచేరి యింకెవ్వరు దిగకుండ వారించిరి లోన [illegible] యుండునని ఒక వైద్యుడు చెప్పెను ఒక కుక్కను [illegible] లోనికిదింపితీయగ అదిచచ్చిపోయెను ఒకదీపము [illegible] ఆరిపోయెను మర్మమైయున్న విషయము రూఢియయ్యెను. చనిపోయినవారి శవపరీక్ష జరుగుచున్నది.

మీ యింటిలో

అన్ని వైపుల చూడుము!

తెరలు మాసిపోయినవా?

కప్పు గుడ్డలు పాడైనవా?

వాటికి బదులు నీవు యడ్సుసాహూరు గుడ్డలను తక్కువధరలకుకొని ఉపయోగించవచ్చును.

అవి మంచి డిజైనులు గలవి

రంగులేవిగాని ఎండకుగాని ఉతుకుటకుగాని మాసిపోవు

ఈరోజు వచ్చి వాటని చూడుడు!

EDSU Fabrics

అల్లావుద్దీను బిల్డింగు, పత్థరుగట్టి, హైదరాబాదు

స్టాకులుంచుకొనువారు:—

౧ ముహమ్మద్ యస్మాన్ అండ్ సన్సు, ఇంపీరియల్ పోస్టాఫీసుకు ఎదురుగా, హైదరాబాదు
౨ యఫ్. డి ఖాన్ అండ్ కో ఇంపీరియల్ పోస్టాఫీసుకు ప్రక్కన, హైదరాబాదు
౩ జే యే కరీం అండ్ కో, జేమ్సుస్ట్రీటు, సికింద్రాబాదు
౪ ఎచ్ యం హాశిమ్, ౧౩౧ జేమ్సుస్ట్రీటు [illegible], సికింద్రాబాదు

రాజకీయనిర్బంధములు

లాహోరున ఆగస్టు ౨౨ తేదీన కాంగ్రెసు కార్యాలయకార్యకర్తలను సర్దారు శార్దూలసింగు గారు మరిముగ్గురు వాలంటీర్లతో గూడ అరెస్టుచేయబడిరి విక్రయనిరోధమను నేరము వీరిపై యారోపింపబడెను ఎడిషనల్ జిల్లా మేజస్ట్రేటు గారు సింగుగారికి ౬ మాసములు కఠినశిక్ష ౫౦ రూపాయిల జుర్మానా లేక ౧ మాసము ఖైదును విధించిరి, సర్దారు గారికి విచారణ సమయమందు వర్తమానపత్రిక 'ఇండియన్'' అని తెల్పిరి, మిగిలిన ముగ్గురు వాలంటీర్లకు ఒక్కొక్కరికి 3 మాసముల శిక్ష విధింపబడినది.

బొంబాయియందు పోలీసు కమీషనరుఆజ్ఞ నుల్లంఘించి విదేశవస్తు విక్రయనిరోధమొనర్చిన రామచంద్ర ఒహాగర్ అను హిందూయువకునకు ప్రధాన రాజధాని మేజస్ట్రేటు 15 మాసముల శిక్ష విధించెను

బొంబాయిలో ౨౨ ఆగస్టుదినమున మూల్జీజేథమార్కెట్టులో విక్రయనిరోధ సేయుచున్న గోవర్ధనదాసు పటేలుగారికి ౬ మాసముల కఠినశిక్ష ౫౦ రూపాయిల జుర్మానా లేక ౬ వారముల ఖైదును విధింపబడెను

ఆగస్టు ౨౨ దినమున పెషావరుకు సంబంధించిన ఇద్దరు కాంగ్రెసు ప్రముఖులు నాదియగాలిక వచ్చుచుండిరి అబోటలూరునాదియా గలికిరోడ్డున మొదటిస్టేషనుకు బయల్వెళ్లగానే అబోటబాదు అరగివెళ్లవలయుననియు అబోటబాదు పురపాలకసంఘపు సరిహద్దులోనే యుండవలయుననియు ఉత్తరువు అందచేయబడెను

అఖిలభారత కాంగ్రెసు సభ్యులగు స్వామి కృష్ణానందగారిని ౭వ ఆగస్టున నిషేధపు యుత్తరువు నుల్లంఘించిన నేరమునకు అరెస్టుచేసిరి. వీరికి ఒక సంవత్సరము కఠినశిక్ష విధింపబడినది బి తరగతి యీయబడినది.

ఆగస్టు ౨౩ వ తేదీ అహమ్మదాబాదునందు మీరాబేన్ గారి శిక్షాకాలము పూర్తియయినందున విడుదలబడిరి. వెంటనే కధియవారు ఎప్పటివలెనే మహాత్ముని సందర్శనమునకు పూనావెళ్లిరి

౧౯వ ఆగస్టు దినమున అహమ్మదాబాదునందు ౯మంది వాలంటీర్లు కాంగ్రెసు బులెటినులు ప్రచురించుచుండగా అరెస్టయిరి. ఒక్కొక్కరికి ౬ మాసముల కఠినశిక్ష విధింపబడినది

ఆగస్టు ౨౨ తేది పెషావరుజిల్లా రెవన్యూ సబ్ డివిజన్ అసిస్టెంటు కమీషనరు కోర్టులో పికెటింగు చేసినందున నలుగురు రక్తవస్త్రధారులు నిర్బంధింపబడిరి

బొంబాయియందు ఆగస్టు ౨౫వ తేదీన బొంబాయి గవర్నమెంటుయొక్క అసాధారణ గెజెటు ప్రకటింపబడినది ఆ గెజెటు క్రిమినల్ లా అమెండుమెంటు ఆక్టు 7వ సెక్షను షోలాపూరునందు అమలునందుంచబడినది దీనిప్రకారము తనకధికారముగల పనిని యేమనుష్యుడైన చేయుచున్న అతనిని అడ్డుపెట్టగూడదు (పికెటింగు చేయరాదు)

మద్రాసు చైనాబజారునందు ఆగస్టు ౨౫ తేదీ ఉదయము విదేశవస్త్రముల అంగళ్లవద్దకుపోవుచున్న వరదాచారి యను కాంగ్రెసు ప్రముఖుని మరి 8 మందిని పోలీసువారు అరెస్టుచేసిరి

---

౧౩ గురు శిక్షితులు విడుదలయగుట

మద్రాసు శాసనోల్లంఘన సందర్భమున నిర్బంధింపబడిన ౧౩౦రిని విడుదలచేయునట్లు ప్రభుత్వాజ్ఞయైనది ఈ నెలాఖరులోగా ౧౦౦మంది విడుదలకావచ్చునని అనుకొనుచున్నారు

జవహరలాల్ నెహ్రూగారి విడుదల వదంతి

అలహాబాదుకు గొనితెచ్చుట

సెప్టెంబరు ౧౨ తేది లోగానే విడుదల కావచ్చును

అలహాబాదు, ఆగస్టు ౩౦ —

జవహరలాల్ నెహ్రూగారిని డెహ్రాడూన్ చెరసాల నుండి అకస్మాత్తుగా రెండవ కంటికిమూడవకంటికి తెలియకుండా మార్చినటుల డెహ్రాడూన్ నుండి తెలియుచున్నది. వీరివిడుదల సెప్టెంబరు ౧౨ తేది సహజముగా జరుగవలెను. ఈ తేదిలోగానే వీరిని విడుదల చేయుదురని ఊహింపబడుచున్నది. తల్లిగారి అస్వస్థత ననుసరించి వీరి చెరసాల మార్పు జరిగియుండునని తెలుపబడెను

నెహ్రూగారిని నైని చెరసాలలో నుంచుట

అలహాబాదు ఆగస్టు, ౨౩ —

నేటి సాయంకాలము పోలీసు కాపలాతో పండిత జవహరలాల్ నెహ్రూగారిని డెహ్రాడూన్ నుండి అలహాబాదు దీసికొనివచ్చి, నైనిచెరసాల యందుంచిరి బహుశః విడుదల చేయువరకు వీరిని యిక్కడనే యుంచెదరని తలంపబడెను

విడుదలతోపాటు అరెస్టులు

౨౬ గురు కాంగ్రెసు వారల అరెస్టు

అజ్మీరులో ౧౧ మంది స్త్రీలు, ౫ గురు పురుషులు సత్యాగ్రహమునకు సంసిద్ధులై యూరేగింపు సాగించిరి. ఎక్కువ దూరము సాగకముందే వీరిని అరెస్టుచేసిరి

బచ్చిరాంలో బహిరంగ సభ జరిపి సత్యాగ్రహమును ప్రోత్సాహించుచు ఉపన్యసించినందులకు ౭ మంది కాంగ్రెసు ప్రముఖులను అరెస్టుచేసిరి.

ఇన్జాపూరులో కాంగ్రెసు కరపత్రములు పంచిన నేరమునకు ఐదుగురు కాంగ్రెసు ప్రముఖులకు చెరి ౬ మాసముల ఖైదు విధించిరి

ఆగస్టు ౨౮ తేదీన కలకత్తా సబ్ డివిజనల్ మేజస్ట్రేటు కోర్టులో జాతీయ పతాకముల వెంటబెట్టుకొని ప్రవేశించి కాంగ్రెసు గీతములను పాడుచు కోర్టు నిశ్శబ్దమునకు భంగము కలుగజేసిన నేరమున కిద్దరు కాంగ్రెసు ప్రముఖులకు చెరి ౩ మాసములు కఠినఖైదు ౫౦ జుర్మానా లేక ౬ వారముల ఖైదు విధించిరి

షిమ్లాలో ఆగస్టు ౨౩ తేదీన డిప్యూటీకమీషనరు కోర్టులో పెద్ద స్తంభమునకు జాతీయపతాకమును కట్టినందున నొక మహమ్మదీయ కాంగ్రెసు వాలంటీరుని అరెస్టుచేసిరి.

వర్తకుల స్వదేశీ అభిమానము

గుడ్డలవర్తకులు, చక్కెరవర్తకులు స్వదేశీ పరిశ్రమలనే ప్రోత్సహించెదమని స్థానిక కాంగ్రెసు ప్రముఖులకు వాగ్దానము చేసినటుల తెలియుచున్నది

ఆగస్టు ౨౮ తేదీన దిండిగల్‌లో సుప్రసిద్ధ కాంగ్రెసువాదియు, న్యాయవాదియు అగు మహాదేవ అయ్యరు, రాజా సర్మ గార్లకు ఉప్పుసత్యాగ్రహ నేరమునకు చెరి ౧ సం॥ ఖైదు విధింపబడెను.

కాంగ్రెసు వాలంటీర్లు అలగిరిస్వామి యార్ పి పాలంచమ్మి వి యార్ పాలంచమ్మి నారాయణరాజా శంకరన్ నాయరు, కరుప్పయ్యగార్లు ౨౮ ఆగస్టు ఉదయము మధురటవునులో విదేశవస్త్ర దుకాణముల యెదుట విక్రయనిరోధము చేసిరి వీరిని పోలీసువారు అరెస్టుచేసిరి (స్వ. మి.)

వర్తకులకు లాభము

గోలకొండ పత్రికయందు ప్రకటన వేయించి వ్యాపారమునందు లాభము పొందుడు. ఈపత్రిక నిజాంరాష్ట్రమునందంతటను, బ్రిటిషిండియాయందును విరివిగా ప్రచారము చేయుచున్నది. ప్రకటనరేట్ల వివరములకు:— మేనేజరు గోలకొండపత్రిక, హైద్రాబాదు అన్నివాయుడు.

కొత్త ఖుబురులు

ఇచ్చి పుచ్చుకొనువారికి అనుకూలముగునట్లు మంచి వర్తులు చేర్చి, అందముగు కాగితముపై ముద్రించబడినవి. ౧౦౦ కి రు ౨ లు. టప్పాఖర్చులు ప్రత్యేకము.

పాంసరీనోట్లు

ఒలిష్టముగు కాగితమున ముద్రించ బడినవి. ౧౦౦ కి రు ౨ లు. టప్పా ఖర్చులువేరు. మరియిన్ని, ఇతర ముద్రణపనులు సిద్ధము చేయబడును.

రసీదు ఫారములు, చెక్కుఫారములు, దరఖాస్తుఫారములు, టికటు బుక్కులు, అప్పుపత్రములు మొదలగువి ఆర్డరు ప్రకారము సిద్ధముచేసి యివ్వబడును.

గోలకొండ ముద్రాక్షరశాల,
త్రూపుబజారు, హైద్రాబాదు

Reg No M 2155

STAMP

Printed and Published by ... at the Golkonda power press, Hyderabad Editor K.Bala krishna Reddy